# జనసైనికులకు భరోసా కల్పించడమే ధ్యేయం



**బాపట్ల - నవభూమి :** జన సైనికులకు, వీర మహిళలకు భరోసాని కల్పించడమే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ధ్యేయమని జనసేన పార్టీ యువ నాయకులు కామిశెట్టి సాయిబాబు బాపట్ల పట్టణంలో క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వారికి కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వంతో పాటు ప్రమాద, జీవిత బీమా పొందవచ్చు అన్నారు. క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పర్యవేక్షణలో జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. భారతదేశంలోనే ఎటువంటి రాజకీయ పార్టీ ఈ కార్యక్రమాన్ని ఇప్పటి వరకు తలపెట్టలేదన్నారు. కార్యకర్తకు , కార్యకర్త కుటుంబానికి అండగా ఉండటం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాల కోసం జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తారని, అటువంటి కార్యకర్తకు ప్రమాదవశాత్తు జరగరానిది జరిగితే పవన్ కళ్యాణ్ రూపొందించిన ఈ క్రియాశీలక సభ్యత్వంతో పాటు ఇన్సూరెన్స్ పొందుపరచడం జరిగిందన్నారు. మొదటి సంవత్సరం సభ్యత్వం కేవలం వందల్లో మాత్రమే ఉందని, రెండో సంవత్సరం అది వేలల్లోకి చేరిందని, మూడో సంవత్సరం లక్షల్లోకి వచ్చిందని, ఈ ఏడాది పది లక్షల పైచిలుకు క్రియాశీలక సభ్యత్వ నమోదు సంకల్పంతో ముందుకు వెళ్లడం జరిగిందని గుర్తు చేశారు. అనంతరం సభ్యత్వాలు తీసుకున్న వారికి జనసేన సభ్యత్వం కార్డు అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు

# సముద్రతీర ప్రాంతాలలో డ్రోన్‌లతో నిఘా





**బాపట్ల - నవభూమి :** యాత్రికుల రక్షణ, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సముద్రతీర ప్రాంతాలలో నిఘా కోసం డ్రోన్ లను వినియోగిస్తున్నామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ఎస్పీ ఆదేశాలతో పోలీస్ అధికారులు శనివారం బాపట్ల జిల్లాలోని సూర్యలంక, రామాపురం బీచ్ లలో, వాడరేవు సముద్రతీర ప్రాంతాలలో డ్రోన్ లను ఎగురవేసి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన సూర్యలంక, వాడరేవు, రామాపురం బీచ్ లలో ఆహ్లాదకరంగా గడిపేందుకు చుట్టుపక్క ప్రాంతాల నుండే కాక ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి యాత్రికులు వస్తుంటారన్నారు. ప్రస్తుతం వేసవి సెలవులు కనుక యాత్రికులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందన్నారు. దానికి అనుగుణంగా సముద్ర తీర ప్రాంతాల్లో పటిష్టమైన భద్రత చర్యలు తీసుకుంటున్నామన్నారు. యాత్రికుల రక్షణ, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అలాగే అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టే ఉద్దేశంతో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ డ్రోన్ లతో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డ్రోన్ లను సముద్ర తీరాలలో ఎగరవేసి వాటి ద్వారా యాత్రికులు ఎవరైనా ఎక్కువ లోతుకు వెళుతున్నట్లయితే వారిని గుర్తించి హెచ్చరించడం, ఎవరైనా ప్రమాదానికి గురి అయినట్లయితే వెంటనే గజఈతగాళ్లు, అవుట్ పోస్ట్, మెరైన్ పోలీసులను అప్రమత్తం చేసి వారిని కాపాడడం, యాత్రికులకు, మహిళలకు అసౌకర్యం కలిగించే ఆకతాయిలను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు, సముద్రతీర పరిసర ప్రాంతాలలో అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడిచేసేందుకు డ్రోన్ లను వినియోగిస్తున్నామని తెలిపారు. యాత్రికులు పోలీస్ శాఖ సూచనలను పాటిస్తూ ఆహ్లాదకరంగా గడిపి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. పోలీస్ శాఖ చేసే సూచనలు యాత్రికుల రక్షణకోసమేనని గ్రహించి పోలీస్ శాఖకు సహకరించాలని తెలిపారు.

## బ్లాక్‌బర్లీని చివరి ఆదుకొనే వరకు

# ప్రభుత్వం అండగా ఉంటుంది



**బాపట్ల - నవభూమి :** పొగాకు రైతులు పండించిన బ్లాక్ బర్లీ ని చివరి ఆకు కొనే వరకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి కింజారపు అచ్చంనాయుడు భరోసా ఇచ్చారు.బ్లాక్ బర్లీ పొగాకు రైతులు, బయ్యర్లుగా ఉన్న కంపెనీ ప్రతినిధులతో ముఖాముఖి కార్యక్రమం మార్టూరు మండలంలోని పర్చూరు శాసనసభ్యులు క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగింది. సుదీర్ఘ చర్చ అనంతరం బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుపై రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను మంత్రి ప్రకటించారు.బ్లాక్ బర్లీ పొగాకును రెండు గ్రేడ్లతో కొనుగోలు చేస్తామని మంత్రి తెలిపారు. కామన్ వెరైటీ క్వింటా ధర రూ.12 వేలకు, లో గ్రేడ్ రకాన్ని రూ.6,000ల లతో కొనుగోలు చేయాలని ధరలను నిర్ణయించారు. అంతర్జాతీయ మార్కెట్ ధరలలో హెచ్చు, తగ్గులు ఉన్నప్పటికీ నిర్ణయించిన ధరను అమలు చేయాలని కంపెనీలకు సూచించారు. పొగాకు కొనుగోలులో ప్రాసెసింగ్ ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. అవసరమైతే మార్క్ ఫెడ్ ద్వారా బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు ప్రారంభిస్తామని ప్రకటించారు. చివరి ఆకు వరకు రైతులు పండించిన పొగాకు పంటను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వాని దేనన్నారు. ఇందుకోసమే ఆరు సబ్ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. కంపెనీలకు ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. కంపెనీల వద్ద సిబ్బంది లేకపోతే ప్రభుత్వ సిబ్బందిని నియమిస్తామని చెప్పారు. వేర్ హౌసింగ్ గోడౌన్లను వినియోగించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.సంక్షోభం నుంచి రైతులను బయటకు తెచ్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని మంత్రి అచ్చంనాయుడు చెప్పారు. కంపెనీలు కథలు చెప్పడం మాని రైతులకు మేలు చేసే ఉద్దేశంతో స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. కంపెనీలు స్పందించకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారనే విషయాలను గుర్తించాలన్నారు. బయ్యర్లుగా ఉన్న కంపెనీలు ఫోన్ చేసినా స్పందించడం లేదని, ఇలా వ్యవహరిస్తే ప్రభుత్వం ఉపేక్షించబోదని స్పష్టం చేశారు. సాధారణంగా 25 మిలియన్ కిలోల పొగాకు సాగు చేయాలని లక్ష్యం కాగా, ప్రస్తుతం 75 మిలియన్ కిలోల పొగాకు సాగు చేపట్టినట్లు తెలిపారు. ఇదే క్రమంలో అంతర్జాతీయ మార్కెట్లో కొంత డిమాండ్ తగ్గడమే సంక్షోభానికి కారణమని వివరించారు. మిర్చి, కొబ్బరి, బ్లాక్ బర్లీ, మామిడి పంటలు సంక్షోభంలోకి కూరుకుపో పోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సంక్షోభంలో ఉన్న రైతులకు ధైర్యం కల్పించాలి, వారి కొరకు కంపెనీలు బాధ్యతతో ముందుకు రావాలని కోరారు. రైతు పక్షపాత ప్రభుత్వంగా రైతుల వెంట నిలిచిందన్నారు. ఆత్మహత్యల మాట ఈ ప్రభుత్వంలో వినపడరాదన్నారు. ధరల స్థిరీకరణ నిధికి రూ.130కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఇటీవల సంక్షోభంలోకి వెళ్లిన టమోటా రైతులను ఆ నిధి నుంచి ఆదుకున్నామన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని, రైతులు ధైర్యంగా ఉండాలని ఆయన సూచించారు. బ్లాక్ బర్లీ పొగాకు పంటను బయ్యర్లు రేపటి నుండే కొనుగోలులు ప్రారంభించాలన్నారు. ఇలాంటి పరిస్థితి రానున్న రోజుల్లో కనిపించరాదని, ప్రత్యామ్నాయ పంటల వైపుకు రైతులు వెళ్లేలా వ్యవసాయ శాఖ అధికారులు చైతన్య పరచాలన్నారు. సంక్షోభం లాంటి ఇబ్బందులు వచ్చినప్పుడే రైతులను ఆదుకోవాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. కంపెనీల ప్రోత్సాహంతోనే బ్లాక్ బర్లీ పొగాకును రైతులు సాగు చేశారని, చివరి ఆకు వరకు కొనేలా ప్రభుత్వం బాధ్యత వహిస్తుందన్నారు. ఆత్మహత్యలు అనే మాట వినపడరాదు, అలాంటి ఆలోచన రైతుల్లోకి రాకూడదన్నారు. రైతుల పక్షాన ప్రభుత్వం నిలిచిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారని, ఈ నేపథ్యంలో కంపెనీలు ముందుకు రావాలి కోరారు. సమస్యల్లో ఉన్న రైతులను ఆదుకోవాల్సిన బాధ్యతను గుర్తించాలన్నారు. వచ్చే ఏడాది పొగాకు పంట సాగు తగ్గించేలా అధికారులు ప్రణాళికలు పొందించుకోవాలన్నారు. రైతుల బాగుంటేనే, కంపెనీలు, కంపెనీలు బాగుంటేనే మీరూ ఇలా ఒకరికొకరు సంయమనంతో ముందుకు సాగాలన్నారు. ప్రాసెసింగ్ ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని, మంత్రి ప్రకటించడంతో ఐటిసి 10 మిలియన్ కు మించి కొనుగోలు చేయాలని, జిపిఐ కంపెనీ 20 మిలియన్లకు పైగా కొనుగోలు చేయాలన్నారు. అలాగే మిగిలిన కంపెనీలు లక్షాలకు మించి పొగాకు కొనుగోలు చేపట్టాలన్నారు. బయ్యర్లు ముందుకు వచ్చి రైతులను ఆదుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన వివరించారు.సంక్షోభంలో ఉన్న రైతులను ప్రభుత్వం కాపాడుతుందని, ఆఖరి కిలో సైతం పొగాకు కంపెనీలు కొనేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి రాజశేఖర్ హామీ ఇచ్చారు. రైతుల వద్ద ఉన్న పొగాకు మొత్తాన్ని కొనుగోలు చేపిస్తామని ప్రభుత్వం భరోసా ఇచ్చిందన్నారు. రైతుల శ్రమను ప్రభుత్వం గుర్తించిందన్నారు. మంచి ధరలతో రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటుందన్నారు. పొగాకు రైతులకు మేలు జరిగేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. మంత్రి ప్రకటించిన ధరలతో కంపెనీలు ముందుకు వచ్చి పొగాకు పంటను కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు ప్రక్రియ, ధరల అమలుపై నిరంతరం పర్యవేక్షిస్తామన్నారు. ప్రభుత్వం కేటాయించిన మేరకు కంపెనీలు కొనుగోలు చేస్తున్నాయా లేదా నిరంతరం పరిశీలిస్తామన్నారు.సంక్షోభంలో ఉన్న పొగాకు రైతులను ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు చెప్పారు. రెండు గ్రేడ్లతోనే పొగాకు కొనుగోలు జరగాలన్నారు. పర్యవేక్షణ సెల్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వం చేపట్టే విధి విధానాలను ఆయన వివరించారు. రైతులకు మేలు చేయడమే లక్ష్యంగా కంపెనీలు ముందుకు రావాలని ఆయన కోరారు.బ్లాక్ బర్లీ పొగాకు సాగుతో తీవ్రంగా నష్టపోయామని, కనీస మద్దతు ధర అమలు చేయాలని ఇంకొల్లు దుద్దుకూరు రైతులు హరిబాబు, వాసు బాబు, కె వెంకట సుబ్బారావు, సూది సుబ్బారావు, మహిళా రైతు రమాదేవి, జె పంగులూరు మండలం రైతులు రావూరి రమేష్ బాబు లు కోరారు. న్యాయం చేయాలంటూ మంత్రి వద్ద అభ్యర్థించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు, టుబాకో బోర్డు చైర్మన్ యశ్వంత్, ఈడి విశ్వసే, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండి సురేష్, సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్ విజయకుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, మార్కెటింగ్ శాఖ అధికారి రమేష్ బాబు, మార్క్ ఫెడ్ అధికారి కరుణ, ఉద్యాన శాఖ ఏడి జెన్నమ్మ, 20 కంపెనీల ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# సోమలమ్మ అమ్మవారి ఆలయ సన్నిధిలో భారీ అన్నదానం





**ఉప్పలగుప్తం (నవభూమి)** ఉప్పలగుప్తం గ్రామపంచాయతీ పరిధి చీకట్లపాలెంలో సోమలమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు సందర్భంగా ఆదివారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు చలివిడి పానకాలు, అమ్మవారికి సమర్పించడం జరిగింది అమ్మవారిని దర్శించుకోవడం భక్తులు జరిగింది అనంతరం 11 గంటల నుండి అదే గ్రామానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు మాజీ సొసైటీ అధ్యక్షులు సలాది నారాయణమూర్తి కుమారుడు ప్రముఖ వ్యాపారవేత్త చంటి గార్ల ఆర్థిక ధన సాయంతో ఆలయ సన్నిధిలో అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ సోమవారం సాయంత్రం 9 గంటల నుండి అమ్మవారి జాతర ఉంటుందని మంగళవారం అమ్మవారి ఆలయం వద్ద తీర్థం వచ్చిన భక్తులకు అమ్మవారి దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామని మరియు సాయంత్రం జబర్దస్త్ టీం ప్రోగ్రాం సినీ ఆర్కెస్ట్రా ఏర్పాటు చేయడం జరిగిందని సోమలమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు

# కొవ్వలి గ్రామ తినేసి పార్టీ ఉపాధ్యక్షులుగా గోవాడ నాగరాజు

**దెందులూరు మే 25 నవభూమి** తెలుగుదేశం పార్టీ అభివృద్ధి సంక్షేమానికి కొవ్వలిలో గ్రామ పార్టీ బలోపేతానికి అందరితో కలిసి సంబంధం చేసుకుని ముందుకు వెళ్లడం జరుగుతుందని కొవ్వలి గ్రామ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గోవాడ నాగరాజు అన్నారు. కావాలి గ్రామ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన గోవాడ నాగరాజు మండల టిడిపి అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు. దెందులూరు నియోజకవర్గం అధ్యక్షులు మోతుకూరు నాని బాబు పలువురు టిడిపి నేతలకు బొకేని అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.దెందులూరు మండలం కొవ్వలి గ్రామ కమిటీ నాయకులతో దెందులూరు మండలం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు ఈ కార్యక్రమంలో నాయకులు కొవ్వలి బ్యాంకు ప్రెసిడెంట్ వెలమటి అనిల యూత్ రామకృష్ణ , వెలమాటి రాంబాబు గారు,లాయర్ ప్రభాకర్ , గద్దే అమరేశ్వర రావు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు



# కొవ్వలి గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**దెందులూరు మే 25 నవభూమి** మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన కొవ్వలి గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీ ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందని దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మోతుకూరి నాని బాబు అన్నారు. కొవ్వలి గ్రామ తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక గ్రామ ముఖ్య నాయకులు వెలమాటి అనిల్, కసుకుర్తి రామకృష్ణ, టిడిపి సీనియర్ నేత అమరేశ్వర రావు నాయకులు ఆధ్వర్యంలో కొవ్వలి గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎంపికయింది. కొవ్వలి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా బగాతి చెన్నారావు, ఉపాధ్యక్షులుగా గోవాడ నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా బోడ రాజకుమార్, కార్యదర్శులుగా పప్పల రవి గంటా ప్రభాకర్ వీర్ల శ్రీనివాస్, గ్రామ కార్యదర్శిగా నిరసు శివాజీ బూర్ల వెంకటేశు, సత్తేన్నపల్లి నాగరాజు, మద్దిల రాజేంద్ర, ఎంపికయ్యారు తెలుగు వ్యతిరే విభాగంలో కొఠారి బాలకృష్ణ తెలుగు యువత అధ్యక్షులుగా, అందుగుల నవీన్ ఉపాధ్యక్షులుగా ఎంపికయ్యారు. ఐటీడీపీ విభాగంలో ఐటీడీపీ విభాగం అధ్యక్షులుగా సురేష్ కుమార్ అధ్యక్షులుగా సనపాల రాజేష్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎంపిక అయ్యారు భాగలో గుత్తా శ్రీనివాసరావు తెలుగు రైతు అధ్యక్షులుగా కార్యదర్శిగా కొల్లి నాగార్జున ఎంపికయ్యారు. వీరిని దెందులూరు మండలం కొవ్వలి గ్రామ కమిటీ నాయకులతో దెందులూరు మండలం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొవ్వలి బ్యాంకు ప్రెసిడెంట్ వెలమటి అనిల్ యూత్ రామకృష్ణ , గోదావరి కాలువ డీసీ చైర్మన్ వెలమాటి రాంబాబు, వీరమాచినేని లాయర్ ప్రభాకర్ , గద్దే అమరేశ్వర రావు. పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు. అనంతరం స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలనేసి నివాళులర్పించారు

# కొవ్వలి గుంతలో ముసలమ్మ తల్లికి పూజలు



**దెందులూరు మే 25 నవభూమి** కొవ్వలి గ్రామంలో ఉత్తర దిక్కున పొలిమేరలో వేంచేసి ఉన్న శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారు శ్రీ కుంటల ముసలమ్మ తల్లి ఆలయం నందు అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారికి పూజలు చేసినారు, పూలమాలలు వేసి పసుపు కుంకాలతో పూజలు చేసి, అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి ముక్కులను తీర్చుకున్నారు అమ్మవారి ఆశీస్సులు గ్రామం అంతా సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ భక్తిశ్రద్ధలతో భజనలు చేశారు, ఆలయ ధర్మకర్త ఆలపాటి రామకృష్ణ దంపతులు గుళ్ళ పూడి వెంకటేశ్వరరావు, గుళ్ళ పూడి మధు,నెర్సు వెంకటరమణ రైతులు పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు

# మట్టా నాగరాజుకి చింతమనేని ఘననివాళి

**దెందులూరు మే 25 నవభూమి** దెందులూరు నియోజవర్గం పెదవేగి మండలం భోగాపురంలో ఆదివారం ఏర్పాటు చేసిన కీర్తిశేషులు మట్టా నాగరాజు పెద్దకర్మ సందర్భంగా దెందులూరు నియోజకవర్గం శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మరియు గ్రామ ప్రముఖులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు చింతమనేని మాట్లాడుతూ సాటి మనిషికి సహాయపడితే ప్రతి ఒక్కరూ దేవుడితో కొలుస్తారని అన్నారు.చిన్న వయసులోనే అందరిని శ్లోక సముద్రంలో ముంచి భువి నుండి దివికేగిన ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.ఈ సందర్భంలో మాజీ సర్పంచ్,తెలుగుదేశం నాయకులు మట్టా బాలయ్య గారి పేరు మీద గ్రామ ప్రజల శ్రేయస్సు కై మంచినీళు ట్యాంకును ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంలో కీర్తిశేషులు మట్ట నాగరాజు తండ్రి మట్టా బాలయ్య గతంలో చేసిన సేవలను గురించి కొనియాడారు.సుమారు 4000 మంది పెద్దకర్మలో పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.





# నేటి కాలానికి అనుగుణంగా పోస్టల్ శాఖను ఆధునికరించాలి

**అనంతపురం మే 25 నవభూమి** అనంతపురం నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల హాస్టల్ ఆవరణం లో ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ ఏపీ సర్కిల్ అనంతపురం డివిజన్ ( పోస్టల్ శాఖ) 8వ ద్వైత్వ వార్షికోత్సవ మహాసభ కు ముఖ్య అతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగాఎంపీ మాట్లాడుతూ మంచి సేవలు అందించే శాఖ పోస్టల్ శాఖ అని, ఈ శాఖ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలు అందిస్తున్న, గ్రామీణ నిరుపేదలకు తక్కువ లావాదేవీలను, త్వరగా ఇవ్వడానికి, ప్రజల్లో మమేకమైనటువంటి సంస్థ అని తెలియజేశారు.పోస్టల్ శాఖ ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఏ ఐ జి డి ఎస్ సంగం నాయకులను ఈ సందర్భంగా అభినందించారు. పోస్టల్ శాఖలో ఉద్యోగులందరూ సమిష్టిగా కృషి చేసి తమ డిమాండ్లను నెరవేర్చుకుని ప్రభుత్వానికి ప్రజలకు మంచి సేవకులుగా ఉండాలని తెలిపారు.గ్రామీణ పోస్ట్ ఆఫీస్లు, పట్టణ పోస్ట్ ఆఫీస్ లతో పోటీపడి సేవలు అందించాలని తెలిపారు. పోస్టల్ ఉద్యోగులకు కోసం తన వంతు కృషి చేస్తానని ఎంపీ తెలియజేశారు.పోస్టల్ ఉన్నతాధికారులు తమ క్రింది స్థాయి ఉద్యోగులను గౌరవించి, వారి నుంచి ఉత్తమ సేవలను ప్రజలకు అందించాలని తెలియజేశారు. పోస్టల్ శాఖ ఉద్యోగులు పోస్టల్ బ్యాంకింగ్ లో రాణించాలని, ప్రజలకు అన్ని రకాల సేవలు అందించాలని తెలియజేశారు.పోస్టల్ శాఖలో అనంతపురం జిల్లాలో 800 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని, దేశవ్యాప్తంగా మూడు లక్షల మంది ఉద్యోగులు ఈ శాఖలో పని చేస్తున్నారని తెలియజేశారు. కేంద్ర గ్రామీణ, కమ్యూనికేషన్ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పోస్టల్ శాఖ ఆధునికరణకి కృషి చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు.కేంద్ర ప్రభుత్వ ఎనిమిదో వేతన సవరణలో గ్రామీణ డాక్ సేవకు ఉద్యోగులకు రావాల్సినటువంటి వేతనాలు అందించాలని, తమను ఉద్యోగులుగా గుర్తించాలని, జి ఐ ఎస్, గ్రాడ్యుటి , వైద్య సేవలు, పెన్షన్, పనికి తగ్గ వేతనమును, ఎనిమిది గంటల పనిని, 8 సెంట్రల్ పే కమిషన్ ద్వారా వేతనాలు ఇప్పించాలని మొదలైనటువంటి ఉద్యోగుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం శాఖ మాత్యులకు అనంతపురం ఎంపీ ద్వారా తెలియజేయాలని పోస్టల్ ఉద్యోగులు తెలియజేశారు.కేంద్ర, రాష్ట్ర సర్కిల్ యూనియన్ లీడర్స్ మాట్లాడుతూ పోస్టల్ శాఖను ఆధునికరించి బ్యాంకు సేవలను విస్తరించడం, అమెజాన్ ఫ్లిప్కార్ట్ వంటి సంస్థల రవాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్గో సేవలను తాము లబ్ధిదారుల ఇంటి వరకు సేవలందించడానికి అవకాశం కల్పించవలసిందిగా ప్రభుత్వాలకు తెలియజేసి పోస్టల్ శాఖ సేవలు ఉపయోగించుకోవాలని ఉద్యోగులు కోరుతున్నారు. ఎన్నో ఏళ్ల నుంచి ప్రజలకు పోస్టల్ శాఖ ఉత్తమ సేవలు, ఖచ్చితమైన సమయము, నాణ్యత మైన సేవలు అందిస్తుందని ఉద్యోగులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ డాగ్ సేవక్ సర్కిల్ యూనియన్ నాయకులుకేశవరావు పి కృష్ణయ్య , రామ్మూర్తి కేంద్ర నాయకులు మహాదేవయ్య వెంకటేశ్వర్లు ,రాష్ట్ర నాయకులు మర్రెడ్డి,రమణారెడ్డి,శ్రీధర్ మురళి మొదలైనటు వంటి పోస్టల్ ఉద్యోగులు పాల్గొన్నారు.



# పోలీస్ పెరడ్ గ్రౌండ్‌లో యోగ కార్యక్రమం



**అనంతపురం మే 25 నవభూమి** అంతర్జాతీయ యోగ దినోత్సవం (జూన్ 21 ,2025 .)కార్యక్రమం లో భాగంగా యోగాంధ్ర " మాసోత్సవం (21/5/2025 నుండి 21/6/2025)కార్యక్రమం ఐదవ రోజు అనంతపురం నందు పోలీస్ పెరడ్ గ్రౌండ్ నందు యోగ కార్యక్రమం ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా అడిషనల్ పోలీస్ సూపరిండెంట్ అడ్మిన్ రమణమూర్తి ,జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి , యోగాంధ్ర కార్యక్రమం జిల్లా నోడల్ అధికారి డా ఈ బి దేవి ఇరువురు యోగ యొక్క ప్రాముఖ్యత గూర్చి యోగ లో పాల్గొన్న వారికి తెలియపరిచారు .అలాగే కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వల ఆదేశాలు మేరకు "యోగ ఫర్ వన్ ఎర్త్ , వన్ హెల్త్ "అన్న నినాదం యోగాఫర్ సెల్ఫ్ అండ్ యోగ ఫర్ సోసైటీ"అన్న లక్ష్యం తో ఈ నెల మే 21 తేదీ నుండి జూన్ 21 అంతర్జాతీయ యోగ దినోత్సవం వరకు జిల్లా యందు ప్రతి రోజు జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు యోగ తరగతులు వివిధ ప్రాంతాలలో నిర్వహించడం జరుగుతుందని అలాగే యోగ ద్వారా అనేక రకాల జబ్బులను ముందుగానే నివారించుకోవడం జరుగుతుందని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా యోగ చేసుకోవాలని దీని వలన మానసిక , శారీరక ఆరోగ్యం పొందడం జరుగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు హరినాథ బాబు ,ధరణి కిశోర్ ,రాజు పవన్ కుమార్ ,బాబు ఆయుష్ జిల్లా అధికారి , డా లల్యా నాయిక్,, యోగ మాస్టర్లు గురురాజరావు , కృష్ణవేణి ,చలపతి , డి పి ఆర్ ఓ గురుస్వామి శెట్టి ,డెమో త్యాగరాజ్ , ఆరోగ్య బోధన అధికారి గంగాధర్ , కిరణ్ ,జిల్లా స్పోర్ట్స్ అధికారి అనిల్ మొదలగువారు పాల్గొన్నారు.

# నాగులుప్పలపాడు ఎస్సైగా రజియా సుల్తానా బాధ్యతల స్వీకరణ




**నాగులుప్పలపాడు, మే 25 (నవభూమి)** నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా షేక్. రజియా సుల్తానా బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం అక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్సై బి. శ్రీకాంత్ మెడికల్ లీవ్ పై వెళ్లిన నేపథ్యంలో, జిల్లా ఎస్పీ ఎఆర్. దామోదర్ ఆదేశాల మేరకు రజియా సుల్తానా ఆదివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆమె జరుగుమల్లి దిశా పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించారు. ఇటీవల ఎస్పీ కార్యాలయంలో ప్రత్యేక స్పందన సెల్‌లో ఎస్సైగా పనిచేస్తూ, అక్కడి నుంచి రిలీవ్ అయ్యారు.ఈ సందర్భంగా నూతన ఎస్సై రజియా సుల్తానా మండల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, మండలంలో పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిత్యం అందుబాటులో ఉంటామని స్పష్టం చేశారు.

# శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానం కొల్లేటికోటలో భక్తులు సందడి





**దెందులూరు మే 25 నవభూమి** కోలేటి కోట శ్రీ పెద్దింట్లమ్మ తల్లి ప్రత్యేక దర్శనం ద్వారా వచ్చిన ఆదాయం - 9340/- 2.ంతరాలయ దర్శనం ద్వారా వచ్చిన ఆదాయం -11600/- 3.కేశఖండనశాల ద్వారా వచ్చిన ఆదాయం-3600/- 4.పెద్ద తీర్థం ద్వారా వచ్చిన ఆదాయం %-1250/-5.చిన్న తీర్థం ద్వారా వచ్చిన ఆదాయం - 2310/- 6.లడ్డు ప్రసాదం ద్వారా వచ్చిన ఆదాయం- 26520/-7.రూమ్స్ అద్దె ద్వారా వచ్చిన ఆదాయం-4500/-8.ఫొటోస్ అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయం-3025/- 9. విరాళం ద్వారా వచ్చిన ఆదాయం-1016/-10. ఘటం ద్వారా వచ్చిన ఆదాయం-100/-ఈరోజు వచ్చిన మొత్తం ఆదాయము- ది63.261/- పెద్దింటి లమ్మ ఆలయ కార్యనిర్వహణా ధికారి కుచిపూడి శ్రీనివాస్ తెలిపారు

# నేడు మాడుగుల రానున్న శ్రీ సత్యసాయి ప్రేమ రథం



**మాడుగుల మే 25 నవభూమి :** భగవాన్ సత్యసాయి బాబా వారి ప్రేమ రథం లోక లోక కళ్యాణార్థం సత్య సాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో జిల్లా పర్యటనలో భాగంగా నేడు మాడుగుల కు వస్తున్నట్లు సత్య సాయి సేవ సమితి కన్వీనర్ కే శ్రీనివాసరావు ఆదివారం తెలిపారు. ఉదయం 7 గంటలకు గ్రామ దేవత మోద కొండమ్మ అమ్మవారి ఆలయం వద్ద నుండి బయలుదేరి గ్రామ పురవీధుల్లో భక్తుల దర్శనార్థం ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున భక్తులందరూ స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కావాలని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

# నేటి నుంచి భారీ వర్షాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**బాపట్ల - నవభూమి :** ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని, వాటి ప్రభావంతో ఈనెల 26 నుండి 29 వరకు కోస్తాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రభావంతో తీర ప్రాంతాలలో 40 నుండి 60 కి.మీ వేగంతో ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు.

# పర్చూరు-ఇంకొల్లు రోడ్డుకు మహర్దశ

- ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక శ్రద్ధ
- 28న రోడ్డు పనులకు శంకుస్థాపన





**పర్చూరు, మే 25 (నవభూమి)** పర్చూరు-ఇంకొల్లు పాత మద్రాస్ రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక శ్రద్ధతో ఈ ప్రధాన రహదారి అభివృద్ధికి మార్గం సుగమమైంది. గత వైసీపీ పాలనలో ఆగిపోయిన రహదారి పనులకు కూటమి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మొత్తం రూ.23.88 కోట్లను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 28న రహదారి పనులకు శంకుస్థాపన జరగనుంది.నరకయాతనకు చెక్%ౌ% ప్రజల ప్రశాంతంగా ఊపిరి గత ఐదేళ్లుగా రహదారి దుస్థితితో పర్చూరు%-%ఇంకొల్లు మధ్య ప్రయాణిస్తున్న ప్రజలు నరకయాతన అనుభవించారు. వందలాది వాహనాలు నిత్యం ఈ మార్గంలో నడుస్తున్నా, రహదారి గుంతలతో శరవేగంగా ప్రయాణం సాధ్యం కాలేదు. గుత్తేదారుడు పనులు మధ్యలోనే ఆపేయగా, వైకాపా నేతల తీరుతో పనులు పూర్తికాలేక పోయాయి.ఎన్నోసార్లు మంత్రి దృష్టికి%ౌ% ఫలించిన చొరవ ఈ అంశాన్ని ఎమ్మెల్యే ఏలూరి పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని పలుసార్లు కలిసి, ఫోటోలు, వీడియోల ద్వారా రహదారి దుస్థితిని వివరించారు. చివరికి ఆయన కృషి ఫలించింది. ప్రభుత్వం రూ.23.88 కోట్ల నిధులు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. పర్చూరు నుంచి ఇంకొల్లు వరకూ 19.3 కిలోమీటర్ల రహదారిని విస్తరించి, బలోపేతం చేయనున్నారు.శరవేగంగా పనులు%ౌ% నాణ్యతకు కట్టుబాటు ఈ నెల 28న శంకుస్థాపన అనంతరం రహదారి పనులు యుద్ధ ప్రాతిపదికన ప్రారంభమవనున్నాయి. నాణ్యత ప్రమాణాలకు లోబడి, వేగంగా పనులు పూర్తయ్యేలా ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. తాను చేసిన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కూటమి సర్కార్‌కు, ఆర్ అండ్ బి మంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.వైసీపీ పాలనపై విమర్శలు గత ప్రభుత్వ హయాంలో అక్రమాల కారణంగా రహదారి పనులు ఆగిపోయాయని, స్వయంగా ఆ పార్టీ ప్రజా ప్రతినిధే బయటపెట్టినదిగా తెలుస్తోంది. తమ ప్రభుత్వ విఫలతను కప్పిపుచ్చుకునేందుకు వైసీపీ నేతలు వర్ణించలేని ప్రయత్నాలు చేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితులకు తిరుగులేని నిదర్శనంగా పర్చూరు%-%ఇంకొల్లు రహదారి నిలిచినట్లు స్థానికులు చెబుతున్నారు.ప్రజల్లో హర్షాతిరేకం ఎట్టకేలకు తమ కష్టాలకు పరిష్కారం దొరికిందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే ఏలూరి చేసిన కృషిని అభినందిస్తున్నారు. కొత్త రహదారి మరింత ప్రయాణ సౌలభ్యాన్ని అందిస్తుందని,అభివృద్ధికి కూడా బాటలు విప్పుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## వైద్య రంగంలో "కిమ్స్"

# మరిన్ని విజయాలు సాధించాలి

- కిమ్స్ హాస్పిటల్ సిల్వర్ జూబ్లీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ,మంత్రి,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ
- నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



**నెల్లూరు,మే 25,(నవభూమి)::** వైద్య రంగంలో ఉత్తమ వసతులతో కూడిన వైద్య సేవలు అందించడం కిమ్స్ హాస్పిటల్ కే సాధ్యమని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు.నెల్లూరు నగరంలోని కస్తూరి దేవి గార్డెన్స్ లో వైభవంగా నిర్వహించిన కిమ్స్ హాస్పిటల్ సిల్వర్ జూబ్లీ కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి,రాజ్యసభ ఎంపీ బీద మస్తాన్ రావు,బొల్లినేని కృష్ణయ్య,శీనయ్య, భాస్కర్ రావ్,ఎమ్మెల్యేలు పాల్గొని.. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కిమ్స్ హాస్పిటల్ స్థాపించిన బొల్లినేని నెల్లూరు జిల్లా స్థానికులు కావడం గర్వంగా ఉందన్నారు.నెల్లూరు వ్యక్తి ఈ స్థాయికి ఎదగడం సంతోషంగా ఉందన్నారు.కిమ్స్ తన సేవలను ఐదు రాష్ట్రాలకు విస్తరించిందని,ఇది గొప్ప విషయమన్నారు.ప్రజలకు తక్కువ ధరకే మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారన్నారు.కిమ్స్ గురించి చెప్పేటప్పుడు డాక్టర్ శ్రీనివాసరాజు గురించి మాట్లాడుకోవాలన్నారు.ఆయన కిమ్స్‌కు మాత్రమే కాదని,నెల్లూరు ప్రజల వ్యక్తి అని కొనియాడారు.కిమ్స్ హాస్పిటల్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు నమోదు చేయాలని, దేశంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించాలని ఆకాంక్షించారు.ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ దేశంలోని ఐదు రాష్ట్రాల్లో వైద్య సేవలు అందిస్తూ లక్షలాదిమంది ప్రాణాలకు కాపాడుతున్న కిమ్స్ హాస్పిటల్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.కిమ్స్ హాస్పిటల్ విజయంలో కీలక పాత్ర పోషించిన హాస్పిటల్ యాజమాన్యానికి, వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.అన్నదమ్ముల ఐకమత్యంతో ఇంతస్థాయికి చేరిందని వెల్లడించారు.ప్రతి ఒక్కరినీ కుటుంబ సభ్యులుగా భావించడం వల్లే ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు సాగారన్నారు.నెల్లూరులో ఎన్నో గుండెలకు ప్రాణం పోసిన వ్యక్తి శ్రీనివాసరాజు అని,అలాంటి వ్యక్తులు ఎంతో మంది కిమ్స్‌లో ఉన్నారని,వారందరి కృషితో హాస్పిటల్ ఈ స్థాయికి ఎదిగిందన్నారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు కిమ్స్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పంచకర్ల రమేష్ బాబు చేతుల మీదుగా వైసిపి పార్టీ నుంచి

# 200 మంది జనసేన పార్టీలో చేరిక





**మాడుగుల మే 25 నవభూమి :** నియోజక వర్గం లోని జనసేన పార్టీ నియోజక వర్గం ఇన్చార్జి రాయపురెడ్డి కృష్ణ ఆధ్వర్యం లో సుమారు 200 వైసిపి శ్రేణులు జనసేన పార్టీ లో చేరారు.కింత వల్లాపురం గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు దామరవుతు అశోక్ సహాయ సహకారాలతో కింతలి వల్ల పురం గ్రామంలో జనసేన పార్టీలో చేరికలు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి విశాఖ జిల్లా ఉమ్మడి రూరల్ అధ్యక్షులు , పెందుర్తి నియోజక వర్గం ఎమ్మెల్యే శ్రీ పంచకర్ల రమేష్ బాబు చేతులు మీదుగా 200 మంది వైసిపి శ్రేణులు జనసేన పార్టీ లో చేరారు.వీరికి రమేష్ బాబు జనసేన కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ నూతనంగా పార్టీలో చేరిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా రానున్న రోజుల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తరఫున ఒక నెల రోజులు లోపల నియోజకవర్గ సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసి ఉమ్మడి ప్రభుత్వం ఏ విధంగా కార్యకలాపాలు ముందుకు వెళ్తా అన్నది తెలియజేశారు.ఇక మీదట నెలలో 8 రోజులు 8 నియోజకవర్గంలో పర్యటిస్తానని,నియోజకవర్గ సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. మాడుగుల నియోజకవర్గ ఇంచార్జి రాయపురెడ్డి కృష్ణ నియోజక వర్గం లో పెండింగ్లో ఉన్న రెండు మండల అధ్యక్షులు సమస్యను పంచకర్ల రమేష్ బాబు కి తెలియజేశారు.అలాగే ఈ కార్యక్రమం లో అతిథులుగా ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చోడవరం జనసేన పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ పి వి ఎస్ ఎన్ రాజు, అరకు పార్లమెంటరీ ఇంచార్జ్ వంపురీరు గంగులయ్య , నర్సీపట్నం ఇంచార్జ్ రాజన్న సూర్య చంద్ర , ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్స్ సారని దేవి త్రివేణి , లక్ష్మీ చౌదరి మరియు వీర మహిళలు కళావతి,పార్వతి, పద్మ,జనసేన పార్టీ ముఖ్య నాయకులు జెర్రిపోతుల నానాజీ, ఒడి చక్రవర్తి, ఉత్తరాంధ్ర ఇన్చార్జి గుర్రాలు శ్రీనివాస్, పైడి కొండలు , సునీల్ నాయుడు,మాడుగుల మండల అధ్యక్షులు శివాజీ, దేవరాపల్లి అధ్యక్షులు గుర్నార్ రామ్మూర్తి నాయుడు, బాలిబోయిన సంతోష్ మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు గుమ్మడి శ్రీరామ్ శ్రీమతి వేరా సురేఖ, రోబ్బా మహేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అలాగే పార్టీ లో చేరిన వారు ఎక్స్ విఆర్ఓ తాళ్లపురెడ్డి త్రినాథ్ కుటుంబం మైచర్ల ఈశ్వరరావు కుటుంబం మైచర్ల అర్జున గణపతి నాయుడు కుటుంబం దండి చందర్రావు కుటుంబం మై చర్ల గణేష్ కుటుంబం దామరవుతూ శ్రీనివాస్ కుటుంబం అపగడ్డ శ్రీధర్ కుటుంబం నక్క లోవరాజు తదితరులు జనసేన పార్టీలో చేరారు.



# ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సభ




**ప్రసంగలపాడు , మే 25 (నవభూమి)** పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా కొరిసపాడు మండలంలోని ప్రసంగలపాడులో ఘనంగా సభ నిర్వహించారు. దేశ విప్లవోద్యమ నేతగా, కమ్యూనిస్టు ఉద్యమానికి శాశ్వతంగా గుర్తింపు తెచ్చిన సుందరయ్యకు అర్థగర్భితమైన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గంగయ్య పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ సుందరయ్య సిద్ధాంతాలు ఈనాటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. ఆంజనేయులు, ఆదిలక్ష్మి, నాతాని హనుమంతరావు, సేవా కోటేశ్వరరావు, నందిపోలు ప్రసాదరావు తదితర నాయకులు సభలో పాల్గొని సుందరయ్య సేవలను స్మరించుకున్నారు.సభలో స్థానిక ప్రజలు, రైతులు, యువత పాల్గొని నేతకు ఘనంగా నివాళులు అర్పించారు.

# వాల్మీకి ఉద్యోగ సంఘం నేతలకు సత్కారం



**అనంతపురం మే 25 నవభూమి** సోమవారం రోజున వాల్మీకి భవన్లో జరిగినటువంటి వాల్మీకి బిడ్డల ప్రతిభా పురస్కారాలు దాదాపు 2000 మందితో దిగ్విజయంగా నిర్వహించిన వాల్మీకి ఉద్యోగ సంఘం ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు ఆర్ సి హక్కులప్ప కి , వారి ఉద్యోగ సంఘ నాయకులకు వాల్మీకి బిడ్డల ప్రతిభా పురస్కారాల కార్యక్రమం దిగ్విజయం అయ్యేందుకు కృషి చేసినందుకు బుక్కరాయసముద్రం వాల్మీకి కళ్యాణ మండపంలో సక్సెస్ మీట్ ను నిర్వహించి వారు మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని వీరు మంచి కార్యక్రమాలకు వాల్మీకి జాతి ఎప్పుడూ మీకు తోడు ఉంటుందని వాల్మీకి జాతి తరపున వాల్మీకి ఉద్యోగ సంఘం నేతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించి వాల్మీకి జాతి కోసం గత ఎనిమిది సంవత్సరాలుగా సేవ చేస్తున్నటువంటి ఉద్యోగ సంఘ నేతలు అందరికీ , 2000 మందికి భోజన సదుపాయాలు నిర్వహించిన వాల్మీకి ముద్దుబిడ్డ బెంగళూరు వాసి సురేంద్ర కి వాల్మీకి జాతి తరపున ఉద్యమాభినందనలు తెలియజేస్తూ ఉమ్మడి వాల్మీకి సంఘం నేతలందరూ , బీసీ సంఘాల నేతలు కూడా పాల్గొని తమ యొక్క హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి ఉద్యోగ సంఘం నాయకులు చైతన్య కుమార్,పవన్ కుమార్,రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ ఈశ్వర్ ,మాజీ ఎంపీపీ కదిరప్ప , మరో మాజీ ఎంపీపీ వాల్మీకి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బ్రహ్మయ్య చంద్రచర్ల హరి , న్యాయవాది కోనయ్య,కొండపల్లి అక్కులప్ప మనంరవి , సాకే నరేష్ బీసీ నాయకులుశ్రీరాములు,ఆది,సాంబ రవి,మద్దిలేటి, అంజి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కోవిడ్ కేసు నమోదు



**అమలాపురం. మే25.(నవభూమి ప్రతినిధి)** అంబేద్కర్ కోనసీమ జిల్లా కే గంగవరం మండలం సత్య వాడకి చెందిన వెంకట్రావు( 64) కోవిడ్ నిర్ధారణ అయినట్లు డి ఎం అండ్ హెచ్ ఓ దుర్గారావు దొర శనివారం తెలిపారు జ్వరం దగ్గు జలుబుతో బాధపడుతున్న2 ఆయన తొలిత ఓ ప్రైవేట్ ఆసుపత్రిని సంప్రదించగా రియాపిడ్ టెస్టులో కోవిడ్ పాజిటివ్ వచ్చిందన్నారు. వెంకట్రావుని కాకినాడ జి జి హెచ్ కు తరలించి . ఆర్ టి పి సి ఆర్ టెస్ట్ చేయగా పాజిటివ్ అనితేలినట్లు పేర్కొన్నారు. ఆ గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాట్లు చేశామని. అన్ని చర్యలు తీసుకుంటున్నాం ఆందోళన చందనవసరం లేదని ఆయన అన్నారు.

# అర్జీదారులు ఆన్‌లైన్ ద్వారా వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం

## జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి

**బాపట్ల - నవభూమి :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం నందు, ప్రతీ మండల స్థాయిలోని రెవెన్యూ కార్యాలయాలు, రేపల్లె , చీరాల రెవెన్యూ డివిజన్ కార్యాలయాలలో జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే అర్జీదారులు ఆన్ లైన్ ద్వారా వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. %వీవవసీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. అలాగే వారి అర్జీల నమోదు, అర్జీల స్థితికి సంబంధించిన సమాచారం ఏమైనా తెలుసుకోవాలనుకుంటే టోల్ ఫ్రీ నెంబర్ 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చున్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## 26న తాడిపత్రిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం



**అనంతపురం, మే 25 నవభూమి** ఈనెల 26వ తేదీన సోమవారం తాడిపత్రిలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, తాడిపత్రి మండల ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తాడిపత్రి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ పై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. తాడిపత్రి మండల ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి %వీవవనిశీఖఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. అలాగే అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని సూచించారు.

## నందిరాజుతోటలో కొబ్బరికాయల కొట్టులో చోరీ






**బాపట్ల – నవభూమి :** బాపట్ల రూరల్ పరిధిలోని నందిరాజుతోట వద్ద శనివారం అర్ధరాత్రి ఓ కొబ్బరికాయల కొట్టులో దొంగలు హల్చల్ చేశారు. రూ.5000 నగదు, గల్లా పెట్ట, కాళ్ల పట్టీలు ఉన్న హ్యాండ్ బ్యాగ్ ఎత్తుకెళ్లిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. బాధితురాలు కందుల జ్యోతి ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు నిందితుడి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

## సజావుగా సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం, మే 25 నవభూమి** యూపీఎస్సీ నిర్వహించే సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలు – 2025 సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. ఆదివారం అనంతపురం నగరంలోని శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో నిర్వహిస్తున్న సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారా అంటూ అధికారులతో జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జామర్లు పని చేసేలా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, పగడ్బందీగా పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, తహసిల్దార్ మోహన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రోటరీక్లబ్ మాజీ అధ్యక్షుడు జాన్‌వెస్లీ మృతి



**బాపట్ల – నవభూమి :** బాపట్ల రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు రన్ ఫర్ జీసస్ కమిటీ కన్వీనర్, సీనియర్ ఎల్ఐసి ఏజెంట్, గూడపాటి జాన్ వెస్లీ (59) శనివారం అర్ధరాత్రి గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. బాపట్ల పట్టణంలో అందిరికి సుపరిచితుడ్కెన జానీవెస్లీ అకస్మికంగా మృతిచెందటం ఆయన కటుంబీకులు, స్నేహితులను కలిసి వేసింది. రన్ఫర్‌జీసస్ కన్వీనర్‌గా బాపట్ల పట్టణంలో పెద్దఎత్తున కార్యక్రమంగా చేపట్టారు. సోమవారం ఆయన అంత్యక్రియులు చెంగాల్‌రాయుడుతోట సమాధుల తోటలో జరుగుతాయని కుటుంబీకులు తెలిపారు

## నేడు బాపట్లలో ప్రథమాంధ్ర మహాసభ 112వ వార్షికోత్సవం

**బాపట్ల –నవభూమి:** బాపట్ల ప్రథమాంధ్ర 112వ వార్షికోత్సవం బాపట్లలోని టౌన్ హాల్ తెలుగు తల్లి విగ్రహం వద్ద సోమవారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని కన్వీనర్ పీసీ సాయిబాబు తెలిపారు. బాపట్ల సీనియర్ సిటిజన్స్ కార్యాయలంలో ఆదివారం సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పీసీ సాయిబాబు మాట్లాడుతూ 1913లో మే 26న బాపట్ల టౌన్ హాలులో 112 ఏళ్ల క్రితం తొలి సమావేశం జరిగిందన్నారు. చారిత్రాత్మక 1913 బాపట్ల ప్రథమాంధ్ర మహాసభ సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునించ్చారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ కోట వెంకటేశ్వర రెడ్డి, కాగిత శ్రీహరిరావు, జీవి సుబ్రహ్మణ్యం, వీరభద్ర రావు, వెంకట్రావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



### సీఎస్ఐ బిషప్‌కు వారంతా ఎదురు ..

## ఉన్నత న్యాయస్థానంలో చుక్కెదురు

- ఎన్నికలను ఆపాలన్న పిటిషన్ డిస్మిస్
- బిషప్ రైట్ రెవ. డా. ఐజక్ వరప్రసాద్‌కు
- న్యాయపరంగా మరో విజయం



**ఆదోని, మే 25(నవభూమి ప్రతినిధి):** సీఎస్ఐ రాయలసీమ డయాసిస్ బిషప్‌ది రయిట్ రెవరెండ్ డా. పి. ఐజక్ వరప్రసాద్ మీద కొన్ని స్వార్థపూరిత శక్తులుదుష్టలాచనలతో విఫలపోరాటాలు చేస్తూనే ఉన్నాయి. ఐతే బిషప్‌కు ఎందరెందరు ఆయనకు వ్యతిరేకంగా పోరాడుతున్నా అడుగడుగునా దేవుడు ఆయనకు సహాయకారిగా ఉన్నాడు కాబోలు .. ఆ దుష్టశక్తుల ఏవీ కూడా పారడంలేదు. ఎక్కడికక్కడ చిత్తవుతున్నాయి. తాజాగా రాయలసీమ లోని ఐదు జిల్లాలో ఉన్న సీఎస్ఐ చర్చిలన్నింటికీ రాబోయే మూడేళ్ల కాలానికి పరిపాలన కమిటీలను ఎన్నుకోవడానికి బిషప్ ఎన్నికల నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. సీఎస్ఐ సినాడ్ 2016 రాజ్యాంగాన్ని అనుసరించి గత మార్చి10న సీఎస్ఐ సెంట్రల్ బోర్డులో చేసిన తీర్మానం (నం: సీబీ/2025/73, తేది:10%-3-%2025) మేరకు బిషప్ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. అందులో టయిం షెడ్యూల్, ప్రిపరేషన్ అండ్ పబ్లికేషన్ ఆఫ్ ఎలక్ట్రోరల్ రోల్‌తో పాటు ఎన్నికలను మే నెల 25వ తేదీలోగా ముగించాలని స్పష్టంగా పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో పాల్గనే వారు కచ్చితంగా తమ రిలీజియన్ స్టేటస్ తెలియజేసే అకడమిక్స్ సర్టిఫికేట్స్ లేదా ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లయితే తమ సర్వీసు రిజిస్టర్‌లో పేర్కొన్న రిలిజియన్ స్టేటస్‌ను తెలిపే ఒరిజినల్ రికార్డులను చూపించి ఓటు హక్కును పొందాలి. ఒకవేళ నిరక్షరాస్యులయితే కుల ధృవకరీణ సర్టిఫికేటును ఎంఆర్ఓ నుంచి తీసుకుని సమర్పించాలి. గొడవలన్నీ ఇక్కడే నుండే మొదలవుతాయి. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కొందరు తాము కూడా క్రైస్తవులమంటూ తప్పుడు సర్టిఫికేట్లను సమర్పించడం వాటిపైన రగడ చోటు చేసుకోవడం చివరకు ఘర్షణలకు దౌర్జన్యాలకు దారి తీస్తోంది. రాయలసీమ జిల్లాలోని 5 జిల్లాల్లో ఉన్న సీఎస్ఐ చర్చిలలో ఎన్నికల ప్రక్రియను బిషప్ ఆదేశాల మేరకు సర్టిఫికేట్లను అన్నింటిని ఎన్నికల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ఓటర్ల జాబితాను సిద్ధం చేస్తుండటంతో నాన్ ఓటర్లందరూ రగిలిపోయారు. ఆదోని లాంటి చోట్ల దాడులు , దౌర్జన్యాలకు తెర తీశారు. ఐతే సందెట్లో సడేమియా అన్నట్లు కొందరు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోని కొందరు నాన్ ఓటర్లను రెచ్చగొడుతూ తమ పబ్బం గడుపు కుంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఎటువంటి పరిస్థితుల్లో మే 24, 25 తేదీల్లో జరిగే ఎన్నికలను డయాసిస్ అంతటా నిలిపేందుకు కుట్రకు తెర లేపారు. హైకోర్టును ఆశ్రయించారు. కడప సెంట్రెల్ చర్చితో పాటు ఐదు జిల్లాలో ఎన్నికలను నిలిపివేసేందుకు యుద్ధప్రాతిపదికన స్టేను మంజూరు చేయాలని కోరుతూ హేమాహేమిలయిన న్యాయవాదులతో పిటిషన్‌ను హైకోర్టులో దాఖలు చేశారు. కాగా చివరి క్షణంలో సమాచారాన్ని తెలుసుకున్న బిషప్ ది రైట్ రెవరెండ్ డా.పి. ఐజకవ్ వరప్రసాద్ హుటాహుటిన అర్ధరాత్రి కడప నుండి అమరావతికి తెల్లవారుజామున హయికోర్టుకు హాజరు కావడం జరిగింది. పిటిషన్‌దారుల పిటిషన్ పూర్వపరాలను పరిశీలించిన అనంతరం హయికోర్టు న్యాయమూర్తి ప్రశ్నల వర్షం కురిపించారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయి రెండు నెలలు కావాస్తున్నా.. ఓటర్ల జాబితాలు సిద్ధయయి నెలలు గావాస్తున్నా ఇన్నాళ్లు ఏం చేశారని పయిగా ఇక తెల్లారితే ఎన్నికలు జరిగే క్షణంలో స్టేను ఇవ్వాలని కోరడం వెనుక దురుద్దేశ్యం ఉందన్న అభిప్రాయానికి వచ్చిన న్యాయమూర్తి స్టేను ఇవ్వడానికి నిరాకరిస్తూ పిటిషన్‌ను డిస్మిస్ చేశారు. దీంతో పిటిషన్‌దారులు కంగుతిన్నారు. బిషప్‌కు న్యాయపరంగా మరో విజయం దక్కింది. స్టే పిటిషన్‌ను డిస్మిస్ చేయడంతో ఎన్నికల ప్రక్రియకు ముందుకు సాగేందుకు మార్గం సుగమమయింది. డయాసిస్‌లోని విశ్వాసులు, పాలకవర్గాలు ఈ నిర్ణయాన్ని హర్షాతిరేకాలతో స్వాగతించాయి. స్టే ఇవ్వకపోవడంతో శని. ఆది వారాల్లో రెండు మూడు చోట్ల మినహా ఐదు జిల్లాల్లో ఎన్నికలు సజావుగా జరిగిపోయాయి. ఎన్నికల్లో విజేతలుగా గెలిచిన వారంతా సంబరాలు జరుపుకుంటూ బిషప్‌ను కలుస్తున్నారు. తమ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు. డయాసిస్ పరిపాలనలో పారదర్శకతకు ఇది మెరుగయిన ఉదాహరణగా నిలుస్తోందని ఈ సందర్భంగా గెలిచిన వారంతా వ్యాఖ్యానిస్తున్నారు. ఎన్నికల ప్రక్రియ చట్టబద్ధంగా, న్యాయపరంగా, నియమానుసారంగా కొనసాగించడంలో బిషప్‌కు బిషపే సాటి అంటూ కితాబును ఇవ్వసాగారు. హయికోర్టు ఇచ్చిన తీర్పు పట్ల డయాసిస్ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ప్రతి ఒక్కరూ హయికోర్టు తీర్పును స్వాగతించారు. ఈ విజయం డయాసిస్ స్థిరత్వానికి, ఐక్యతకు బలమవుతుందని విశ్వాసులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఎన్నికల ప్రక్రియను అడ్డుకోకుండా ఆదోని సీఎస్ఐ హెలీ ట్రినిటీ చర్చి సెక్రటరీ డేవిడ్ ముందస్తు జాగ్రత్తగా స్థానిక, జిల్లా న్యాయస్థానాలలో కేవియట్ పిటీషన్‌ను వేయడం జరిగింది. కేవియట్ నోటీసులను అందుకున్న వారంతా అందులోని సారాంశాన్ని అర్థం చేసుకోలేక తమకే నోటీసులను ఎందుకిచ్చారంటూ ఆదివారం చర్చి ప్రాంగణంలో తిట్ల పురాణాన్ని అందిపుచ్చుకున్నారు. " వాట్ బ్లడీ నోటీస్ యు సెంట్ .." అంటూ న్యాయమూర్తి ఇచ్చిన కేవియట్‌నే కామెంట్ చేసే దుస్సాహానికి ఒడిగట్టారు ఒకరు! ఇక చేసేదేమీ లేక వెనుదిరిగారు. ఏది ఏమయినా రాయలసీమంతటా ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో బిషప్ ది రయిట్ రెవ డా పి. ఐజక్ వరప్రసాద్ పాత్ర ఎంతయినా అభినందనీయం

## టీచర్ల బదిలీలకు 4,652 దరఖాస్తులు



**ఒంగోలు -నవభూమి:** ఉమ్మడి జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి శనివారం సాయంత్రానికి 4,652 దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటికే గ్రేడ్ టూ ప్రధానోపాధ్యాయులకు దరఖాస్తు గడువు ముగిసింది. స్కూల్ అసిస్టెంట్‌లు, ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎంలకు శనివారం రాత్రికి ముగియాల్సి ఉంది. అయితే సాఫ్ట్‌వేర్ లోపంతో దొర్లిన తప్పులు సరికాకపోవడంతో ఆదివారం కూడా దరఖాస్తుకు అవకాశం కల్పించారు. ఉపాధ్యాయుల బదిలీల దరఖాస్తుల పరిశీలన ప్రారంభమైంది. హెచ్‌ఎంల బదిలీల దరఖాస్తుల పరిశీలన పూర్తయింది. శనివారం రాత్రికి వారి ప్రాథమిక సీనియారిటీ జాబితా విడుదల కానుంది. స్కూల్ అసిస్టెంట్ల బదిలీలకు దరఖాస్తు గడువు మరో రోజు పొడిగించారు. అయినప్పటికీ మొదటి దశ పరిశీలన ప్రక్రియను మండల విద్యాధికారులు చేపట్టారు. వాస్తవానికి హైస్కూళ్లలో పనిచేస్తున్న ఎస్ఏల దరఖాస్తుల పరిశీలన ఉప విద్యాధికారులు చేయాల్సి ఉంది. అయితే వేలసంఖ్యలో వస్తుండటంతో మొదటి దశ పరిశీలన బాధ్యతలను ఆర్‌జేడీ ఎంఈవోలకు అప్పగించారు. శుక్రవారం రాత్రి 11 గంటలకు ఎంఈవోలకు ఆర్‌జేడీ వెబెక్స్ సమావేశం నిర్వహించి ఈ బాధ్యతలను అప్పగించారు. ఆ ప్రకారం హైస్కూల్ హెచ్‌ఎంలు తమ పాఠశాలలో బదిలీ కోసం దరఖాస్తు చేసుకున్న ఎస్ఏల వివరాలను పరిశీలించి ధ్రువీకరిస్తున్నారు. ఆతర్వాత ఆ టీచర్ దరఖాస్తు ప్రింట్ తీసి, ఎస్ఆర్‌తో సహా ఎంఈవో కార్యాలయానికి వెళ్లి ఆ వివరాలన్నీ ధ్రువీకరించుకుంటున్నారు. డీఈవో ఆధ్వర్యంలో రెండో దశ పరిశీలన రెండో దశ పరిశీలన జిల్లాస్థాయిలో డీఈవో ఆధ్వర్యంలో జరుగుతోంది. అది కూడా స్థానిక డీఆర్ఆర్ఎం హైస్కూల్‌లో ప్రారంభమైంది. ఇందుకోసం 11 బృందాలను ఏర్పాటు చేస్తూ డీఈవో కిరణ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. మొదటి దశలో ఎంఈవోల పరిశీలన పూర్తయిన తర్వాత ఆ టీచర్ ఎస్ఆర్‌లోని మొదటి పేజీ, పుట్టిన తేదీ, మొదట జాయినింగ్, ఉద్యోగోన్నతి పొందిన వివరాలన్నీ ఎస్ఆర్ పేజీలను నకళ్లు తీసి దరఖాస్తు ప్రింట్ కాపీకి జతచేసి డీఈవోకు సమర్పించాలి. స్పౌజ్ సర్టిఫికెట్, ప్రాధాన్యత కేటగిరీ పాయింట్లకు సంబంధించిన వైద్య ధ్రువీకరణ పత్రాల జెరాక్స్ కాపీలు జిల్లాస్థాయి పరిశీలనకు పంపాలి. పది టీంలు ఆ వివరాలను పరిశీలిస్తాయి. ఒక బృందం మాత్రం తప్పనిసరిగా బదిలీ కావాల్సిన వారందరూ దరఖాస్తు చేశారా? లేదా? అన్న విషయాన్ని పరిశీలిస్తుంది. జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ల బదిలీలకు 3వేలకుపైగా దరఖాస్తులు రాగా వాటిలో సగానికిపైగా మొదటి దశ పరిశీలన పూర్తయినట్లు అధికారులు చెప్తున్నారు. ఇదిలా ఉండగా బదిలీ దరఖాస్తులకు సంబంధించిన సాఫ్ట్‌వేర్‌లో అనేక లోపాలు ఉత్పన్నమవుతున్నాయి. ఇది ఉపాధ్యాయులకు తలనొప్పిగా మారింది. దీంతో ప్రక్రియలోనూ జాప్యం జరుగుతోంది వచ్చిన దరఖాస్తులు ఇలా..గ్రేడ్ టూ ప్రధానోపాధ్యాయులు 141మంది, స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజ్ (తెలుగు, ఇంగ్లీష్, హిందీ) సబ్జెక్టులకు 1,156మంది, స్కూల్ అసిస్టెంట్ నాన్‌లాంగ్వేజ్ (గణితం, ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్, సోషల్ స్టడీస్)లకు 1,624 మంది, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంలు 138మంది, సెకండరీ గ్రేడ్ టీచర్‌లు 1,593 మంది బదిలీలకు దరఖాస్తు చేశారు. సెకండరీ గ్రేడ్ టీచర్‌ల బదిలీలకు దరఖాస్తు గడువు ఈనెల 27 వరకూ ఉంది.

## ఎనకౌంటర్లపై న్యాయ విచారణ జరిపించాలి

**కర్నూలు -నవభూమి:** మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు, ఇతర ఆదివాసీ మావోయిస్టు నాయకుల ఎనకౌంటర్‌పై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని ప్రజాస్వామ్య సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఎనకౌంటర్ హత్యలను నిర సిస్తూ కలెక్టరేట్ ఎదుట ప్రజాస్వామ్య సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహిం చారు. వేదిక కన్వీనర్ రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించిన ఈకార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. ప్రజాభ్యుదయ సంస్థ నాయకుడు భార్గవ నిరసన ప్రదర్శనను ప్రారం భించారు. విరసం రాష్ట్ర నాయకుడు పాణి మాట్లాడుతూ శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించి, మావో యిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శిని హత్యచేయడం దుర్మార్గ మని, కేంద్ర ప్రభుత్వానికి కనీస మానవీయ విలువలు కూడా లేవని, పెద్దఎత్తున ప్రజాస్వామిక వాదులు ఈహత్యలను ఖండించాలని పిలుపునిచ్చారు. పౌర హక్కుల సంఘం కర్నూలు జిల్లా కార్యదర్శి అల్లా బకాష్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎనకౌంటర్‌లో చనిపోయినవారి శవాలను కూడా బంధు వులకు అప్పగించడం లేదని, ఇది అంతర్జాతీయ పౌర హక్కుల ఉల్లంఘన అని అన్నారు. సీపీఐ నగర కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ల ప్రయోజనాల కోస మే ఈ హత్యలు చేయిస్తున్నాయన్నారు. ఈనిరసనలో ఎస్‌డీపీఐ నాయకుడు చాంద్ బాషా, పీడీఎస్‌యూ నాయకుడు రమణ, రాయలసీమ విద్యావంతుల వేదిక కోకన్వీ నర్ భాస్కరరెడ్డి, ప్రజాఅభ్యుదయ సంస్థ నాయ కులు శ్రీనివాసరావు, యోహాను, కుల నిర్మూలన పోరాట సమితి నాయకుడు సుబ్బరాయుడు, విద్యావంతుల వేదిక సభ్యుడు రత్నం ఏసేపు పాల్గొన్నారు.





## న్యూయార్కులో పర్యటించిన అమలాపురం ఎంపీ



**అమలాపురం. మే25. (నవభూమిప్రతినిధి)** ఆపరేషన్ సింధూం ఉగ్రవాదుల నియంత్రణ చర్యలను ప్రపంచ దేశాలకు వివరించేందుకు కేంద్ర అఖిలపక్ష బృందం పలు దేశాలలో పర్యటిస్తోంది ఈ బృందంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ ఉన్నారు న్యూయార్క్ లోని 9/11 మెమోరియల్ను శనివారం సందర్శించామని హరీష్ పేర్కొన్నారు ఉగ్రవాదం పై ప్రపంచమంతా ఏకమై పోరాడాలన్నారు. అనంతరం గయానా దేశం బయలుదేరినట్లుగా ఎంపీ హరీష్ మాధుర్ ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు.

## యజ్ఞ ఆసుపత్రి వైద్యశిబిరానికి విశేష స్పందన



**బాపట్ల – నవభూమి :** బాపట్లలోని ప్రముఖ వైద్య సేవా సంస్థ యజ్ఞ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత ఎముకల కీళ్ల వైద్య శిబిరం (ఆర్థోపెడిక్ క్యాంప్) ప్రజల నుండి విశేష స్పందన వచ్చింది. ఈ వైద్యశిబిరంలో 250 మందికి పైగా రోగులు పాల్గొని వైద్య సేవలు పొందారు. ఈ శిబిరంలో ప్రధానంగా బోన్ మినరల్ డెన్సిటీ పరీక్షను ఉచితంగా అందించారు. సాధారణంగా రూ.2500 ఖర్చయ్యే ఈ పరీక్ష వయోవృద్ధులు, కీళ్ల నొప్పులతో బాధపడేవారు, ఎముకల బలహీనత అనుభవించే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. పేషెంట్లు తమ ఆరోగ్య స్థితిని ముందుగానే తెలుసుకోవడంతో పాటు, వైద్యుల సలహాతో తగిన చికిత్స పొందారు. ఈ శిబిరంలో హృదయ వైద్య నిపుణుడు డాక్టర్ యజ్ఞ శ్రీకాంత్ బెల్లంకొండ (డీఎం కార్డియాలజీ) ఎముకల, కీళ్ల వైద్య నిపుణుడు డాక్టర్ టి. పవన్ కుమార్ (ఎంబీబీఎస్.ఎంఎస్ ఆర్థో – యూనివర్సిటీ గోల్డ్ మెడలిస్ట్) లు ప్రతి రోగికి విశ్లేషణాత్మకంగా వైద్య సేవలు అందించారు. శిబిరంలో రక్తపరీక్షలు, వయస్సుతో పాటు వచ్చే ఎముకల సమస్యలపై స్క్రీనింగ్, ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసిన ఆసుపత్రి నిర్వహాక బృందానికి ప్రజలు కృత్జతలు తెలిపారు.

## మహానాడుకు రాష్ట్రం నలుమూలల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలి



**బాపట్ల – నవభూమి :** మహానాడు కు రాష్ట్రం నలుమూలల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పిలుపునిచ్చారు. కడపలో మహానాడు ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులతో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నాను. ఈ నెల 27, 28, 29వ తేదీల్లో జరగనున్న మహానాడును విజయవంతంగా నిర్వహించేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించాం. రాష్ట్రం నలుమూలల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరానున్న నేపథ్యంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోవాలని నాయకులు, సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది.

## నగరం పిహెచ్ ఉద్యోగులపై ఆర్డిఓ మాధవి ఆగ్రహం

**అమలాపురం .మే25. నవభూమి.** అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం నగరం పిహెచ్సి అధికారులపై అమలాపురం ఆర్డీవో మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం నగరం పిహెచ్సి శిధిల స్థితిలో ఉన్న పాత భవనమును పరిశీలించారు నూతనంగా నిర్మించిన భవనం అందుబాటులో ఉండగా ఈ శిధిల స్థితి భవనంలో చిన్నారులకు ఎందుకు ఇంజక్షన్ వేస్తున్నారని ఆ భవనం ఉండగా ఈ భవనంలో ఎందుకు మీరు ఎందుకు విధులు నిర్వహిస్తున్నారని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం. శిధిలమైన పాత భవనాన్ని తొలగించాలని అలాగే పీహెచ్సీ చుట్టూ ఉన్న చెట్లను తొలగించాలని అధికారులను ఆదేశించారు.. ఆమె వెంట ఇన్ చార్జ్ ఎమ్మార్వో కే శరణ్య తదితరులు ఉన్నారు





## ప్రజల ఆశీర్వాదంతో జరిగిన ఈ శుభకార్యం ఎప్పటికీ గుర్తుంటుంది

**చిత్తూరు -నవభూమి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంతింటి గృహప్రవేశం కుప్పంలో పండువలా జరిగింది. సీఎం చంద్రబాబు ఎప్పట్నుంచో అనుకుంటున్న సొంతింటి కల ఈరోజు నెరవేరింది. ఆదివారం తెల్లవారుజాము 4:30 గంటలకే గృహప్రవేశ పూజా కార్యక్రమాలు జరిగాయి. చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులు సంప్రదాయ పద్ధతిలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి ఆమె తనయుడు మంత్రి లోకేశ్ సోషల్ మీడియా వేదికగా సంతోషం వ్యక్తం చేశారు. ఎంతో సంతృప్తినిచ్చింది: నారా భువనేశ్వరి.."కుప్పంలో సొంతింటి గృహప్రవేశ కార్యక్రమం నాకు ఎంతో సంతోషాన్నిచ్చింది. 36 ఏళ్లుగా మా కుటుంబానికి అండగా ఉంటూ... మమ్మల్ని ముందుకు నడిపిస్తూ మాకు ఆత్మబంధువులైన కుప్పం ప్రజల ఆశీస్సుల నడుమ గృహప్రవేశం జరిగింది. కల్మషం లేని మంచి మనుషుల మధ్య... మా కుటుంబ సభ్యులుగా భావించే ప్రజల ఆశీర్వాదంతో జరిగిన కార్యక్రమం ఎంతో సంతృప్తినిచ్చింది. నియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రజల మధ్య జరిగిన ఈ శుభకార్యం ఎప్పటికీ గుర్తుండిపోతుంది. కుప్పం నియోజకవర్గ ప్రజల దీవెనలకు, ఆత్మీయతకు, అభిమానానికి, మద్దతుకు శిరస్సు వంచి నమస్కారాలు తెలుపుతున్నా.

## ఇనసర్వీస్ టీచర్లకు బదిలీల్లో అవకాశమివ్వాలి



**అనంతపురం -నవభూమి:** ఉపాధ్యాయుల బదిలీల్లో ఇనసర్వీస్ బీఈడీ టీచర్లకు అవకాశం కల్పించాలని ఎంఈఎఫ్ నాయకు లు డిమాండ్ చేశారు. శనివారం ఆ సంఘం జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ ఇతర నాయుకులు డీఈఓ ప్రసాద్‌బాబును కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎస్‌జీటీలుగా పనిచే స్తూ.. ఇనసర్వీస్‌లో బీఈడీ కోర్సు చాలా మంది టీచర్లు చేస్తున్నారన్నారు. అయితే 2023-2025 బ్యాచ టీచర్లు మాత్రమే బదిలీకి దరఖాస్తు చేసే వెసలుబాటు ఇచ్చారన్నారు. 2024-26 బ్యాచ టీచర్లకు అవకాశం ఇవ్వక పోవడంతో వారికి తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. వీరిలో కూడా చాలా మంది 2016లో నుంచి మారుమూల ప్రాంతాల్లో తొమ్మిదేళ్ల పాటు పనిచేసిన వారు ఉన్నారన్నారు. అయితే అలాంటి వాళ్లకు ఈ బదిలీల్లో అవకాశం ఇవ్వకపోవడంతో 1977 నుంచి ఇన సర్వీస్ ఎస్సీ, ఎస్టీ టీచర్ల ఆనడ్యూటీ సౌకర్యాన్ని ప్రభుత్వమే నీరుగార్చినట్టు అవుతుందన్నారు. ఆ వర్గం టీచర్ల సమస్యను దృష్టిలో ఉంచుకుని వాళ్లకు బదిలీల్లో దరకాస్తు చేసుకోడానికి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు డీఈఓకు వినతిపత్రం అందించారు.

## అధ్వానంగా రోడ్లు



**రాప్తాడు, -నవభూమి:** మండల కేంద్రమైన రాప్తాడు నుంచి గంగలకుంట గ్రామానికి వెళ్లే దారి గుంతలమయంగా ఉంది. చాలా ఏళ్ల క్రితం నిర్మించడంతో తారురోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. మండల కేంద్రమైన రాప్తాడు నుంచి గంగలకుంట రెండు కిలోమీటర్ల దూరంలో ఉంది. 44వ, 42వ జాతీయరహదారులకు పక్కనే ఉన్న ఈ గ్రామానికి రోడ్డు గుంతల మయంగా ఉంది. చాలా ఏళ్ల నుంచి తారురోడ్డుకు మరమ్మతులు కూడా చేయలేదు. అలాగే గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామ చెరువు మరవ సమీపంలో జగనన్న కాలనీ ఏర్పాటైంది. ఇళ్లు మంజూరవడంతో లబ్దిదారులు ఇళ్లు నిర్మించుకున్నారు. కాలనీకి వెళ్లే దారి మట్టి రోడ్డు కావడంతో వర్షాకాలంలో చిన్నపాటి వర్షానికే బురదమయంగా మారుతోంది. రోడ్డుకు మట్టి తోలించి చదును చేస్తే కాలనీకి, పొలాలకు వెళ్లే వారికి సౌకర్యంగా ఉంటుందని ప్రజలు కోరుతున్నారు.ప్రమాదకరంగా గుంత రాప్తాడు మండలంలోని బండమీదపల్లి నుంచి వరిమడుగు వెళ్లే దారిలో పిఏబీఆర్ కుడి కాలువ సమీపంలో గుంత ప్రమా దకరంగా ఉంది. ఆ దారి గుండా నిత్యం వాహనాలు వెలుతుంటాయి. రాత్రి సమయంలో కూడా ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలు వెలుతుంటాయి. రహదారి మధ్యలో గుంత ఉండటం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రహదారి మధ్యలో ఉన్న గుంత పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.

## కడపలో మహానాడుకు తరలిరండి: ఎమ్మెల్యే

**అనంతపురం -నవభూమి:** కడపలో ఈ నెల 27వ తేదీ నుంచి జరిగే రాష్ట్ర స్థాయి టీడీపీ మహానాడు వేడు కలకు పెద్దఎత్తున నా యకులు, కార్యకర్తలు తరలిరావాలని ఎ మ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆయ న శనివారం టీడీపీ జిల్లా కార్యా లయంలో పార్టీ జిల్లా అధ్య క్షుడు వెంకటశివుడు యాదవ్, నియోజక వర్గ పరిశీలకుడు లక్ష్మీనారాయణతో కలిసి అనంతపురం అర్బన నాయ కులతో సమావేశమయ్యారు. మహానాడుకు తరలివెళ్లేం దుకు చేయాల్సిన ఏర్పాట్ల పై చర్చించారు. ఈనెల 27 నుంచి మూడు రోజులపాటు కడపలో మహా నాడు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడు తూ.... మహానాడులో తొలి రోజు పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి, రెండో రోజు ఈ ప్రభుత్వ ఏడాది విజయంపై చర్చ, మూడో రోజు ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ ని ర్వహించాలని అధిష్టానం నిర్ణయిం చిందని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని మూడో రోజు బహిరంగ సభకు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మహానాడుకు వచ్చే కార్యకర్తలకు ఎక్కడా ఎలాం టి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పా ట్లు చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు గంగారామ్, తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, లక్ష్మీనరసింహ, ఫిరోజ్ అహ్మద్, స్వామిదాస్, రమేష్, ముక్తియార్, చేపల హరి, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.మహానాడు ఏర్పాట్ల పరిశీలన : కడపలో మహానాడు ఏర్పాట్లను శనివారం సాయంత్రం ఎమ్మెల్యే దగ్గుపాటి పరిశీలించారు. మంత్రులు నిమ్మలరామానాయుడు, బీసీ జనార్దనరెడ్డి, ఏడీసీసీ బ్యాంక్ చైర్మన ముం టిమడుగు కేశవరెడ్డి, ఇతర నాయకులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు.



# హాస్టల్ భవనాలకు రూ.12 కోట్లు

**ఏలూరు రూరల్, మే 24 (ఆంధ్రజ్యోతి):**ఏలూరు జిల్లాల్లో శిథిలావస్థలో ఉన్న 4 ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను రూ.12 కోట్లతో నూతన భవనాలు నిర్మిస్తునట్లు సాంఘిక సంక్షేమశాఖ ఇన్‌చార్జి జాయింట్ డైరెక్టర్ ఎం.ముక్కంటి చెప్పారు. ఏలూరు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో కైకలూరు, పెదపాడు, గండుగొలను, ముదినేపల్లిలలో శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల స్థానంలో రూ.12 కోట్లతో కొత్త భవనాలు నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ఏలూరు జిల్లాలో మొత్తం 59 ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు ఉన్నాయని, వాటిలో 53 ప్రభుత్వ భవనాల్లో, 6 ప్రైవేటు భవనాల్లో నిర్వహిస్తున్నామన్నారు. మొత్తం 59 వసతి గృహాల్లో 27 బాలుర వసతి గృహాలలో 1,766 మంది విద్యార్థులు, 32 బాలికల వసతి గృహాల్లో 2,694 మంది విద్యార్థినులు వసతి పొందుతున్నారు. ప్రభుత్వం నిర్వహించే భవనాలలో 52 భవనాలు మరమ్మతులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5.72 కోట్లు మంజూరు చేసిందన్నారు. 90 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన 10 శాతం పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. జూన్ మొదటివారం నాటికి భవనాల మరమ్మతులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 56 సంక్షేమ వసతి గృహాల్లో 448 సీసీ కెమెరాలు అమర్చామన్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో 6,900 మంది ప్రవేశాలు లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాలలో 87శాతం, ఇంటర్మీడియట్‌లో 89 శాతం హాస్టల్ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ముక్కంటి తెలిపారు.పూళ్ల హాస్టల్‌లో సమీక్ష భీమడోలు:రానున్న విద్యాశాఖ సంవత్సరంలో అధికారులు సమన్వ యంతో పనిచేసి హాస్టల్స్ అడ్మిషన్ల లక్ష్యాలను చేరుకోవాలని జేడీ ముక్కంటి పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం భీమడోలు మండలం పూళ్ల ప్రభుత్వ బాలికల వసతి గృహంలో ఉంగుటూరు పరిధిలో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బందితో సమీక్షించారు. ఉంగుటూరు పరిధిలోని నిడమర్రు, ద్వారకాతిరు మల, భీమడోలు, ఉంగుటూరు మండలాలకు చెందిన అధికారులు,సిబందికిసూచనలిచ్చారు.సర్పంచ్‌సుజాతప్రసాద్ పాల్గొన్నారు.



# రికార్డులు తిరగరాసేలా యోగా డే


**విశాఖపట్నం, -నవభూమి:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను వచ్చే నెల 21న అట్టహాసంగా, గత రికార్డులు తిరగరాసేలా నిర్వహించాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితతో కలిసి శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ యోగా వేడుకల్లో నగర పౌరులు, ఉద్యోగులు, విద్యార్థులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, నేవీ, కోస్టుగార్డు, యోగా అసోసియేషన్లు, వాకర్స్ అసోసియేషన్లు, వ్యాపారులు, విభిన్న ప్రతిభావంతులు, కార్మికులు...అందరూ పాల్గొనేలా అధికారులు చూడాలన్నారు.కంపార్టుమెంటుకు 1,000 మంది...యోగా వేడుకలకు సంబంధించి వివరాలను కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ సమావేశంలో వివరించారు. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించాలంటే భాగస్వామ్యులంతా ఒకే వేదికపై కొనసాగాలని, మధ్యలో ఎక్కడా కనెక్టవిటీ తెగిపోకూడదన్నారు. అందువల్ల ఆర్కే బీచ్ రోడ్డులో కాళీమాత గుడి నుంచి భీమిలి వరకూ 26.5 కి.మీ. పొడవునా కార్యక్రమం నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్టు పేర్కొన్నారు. ప్రధాన వేదిక కాళీమాత గుడి నుంచి వైఎంసీనే వరకూ ఉంటుందని, దీంట్లోనే ప్రధానమంత్రి, గవర్నర్, ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్ర మంత్రులు పాల్గొంటారన్నారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు 26.5 కి.మీ. పొడవునా 127 కంపార్టుమెంట్లు ఏర్పాటుచేస్తున్నామని, ప్రతి కంపార్టుమెంటులో 1,000 మంది పాల్గొంటారన్నారు. ప్రతి కంపార్టుమెంటుకు ఇన్‌చార్జి, 10 మంది వలంటీర్లు ఉంటారన్నారు. ప్రతిచోట చిన్న వేదిక, మైక్ సిస్టమ్, అభ్యాసకులు కనిపించేలా ఎల్ఈడీ స్క్రీన్లు పెడతామన్నారు. తొమ్మిది కిలోమీటర్ల మేర రోడ్డుకు ఇరువైపులా, 18.5 కి.మీ పొడవున రోడ్డుకు ఒకవైపు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రధాన రహదారిపై 1.24 లక్షల మందిని, మరొక 25 అదనపు వేదికల్లో మిగిలిన వారిని భాగస్వామ్యం చేస్తామన్నారు. ఆర్గానిక్ బ్రేక్ ఫాస్ట్ పెట్టేందుకు యోచిస్తున్నట్టు కలెక్టర్ వివరించారు. జిల్లాలో వివిధ యోగా అసోసియేషన్లతో సమన్వయం చేసుకుని మూడు దశల్లో శిక్షణ అందిస్తామని, ఇప్పటికే టీవోటీ, మాస్టర్ ట్రైనీలను గుర్తించామని, వారి ద్వారా మండల, గ్రామ స్థాయిల్లో శిక్షణ ఇస్తామన్నారు.వర్షం వస్తే ప్రత్యామ్నాయంగా ఏయూలో వేదిక ఒకవేళ జూన్ 21న వర్షం వస్తే కార్యక్రమం నిర్వహణకు ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ప్రధాని, గవర్నర్, సీఎం, మంత్రులు, ఇతర ప్రముఖులు పది వేల మంది యోగాసనాలు వేసేలా షెడ్లు వేస్తున్నామని, ఇవి జూన్ 12వ తేదీకల్లా అందుబాటులోకి వస్తాయన్నారు. వర్షం లేకపోతే వుడా పార్కు సర్కిల్ నుంచి చినవాల్తేర్ రోడ్డు, ఏయూ అవుట్‌గేటు మార్గం గుండా ఇంజనీరింగ్ కళాశాలకు అనుసంధానం చేస్తామన్నారు. సమీక్షలో ప్రభుత్వ విప్‌లు పి.గణబాబు, వేపాడ చిరంజీవిరావు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, పి.విష్ణుకుమార్‌రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, ఏపీ కో-ఆపరేటివ్ ఆయిల్‌సీడ్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జీ, ఎన్టీఆర్ వైద్యసేవా వైస్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, డీసీపీలు అజిత వేజెండ్ల, మేరీ ప్రశాంతి, డీఆర్వో భవానీశంకర్, ఆర్డీవోలు శ్రీలేఖ, సంగీత్‌మాథుర్, నేవీ, కోస్టుగార్డు, జిల్లాలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



## సింహగిరి దుర్ఘటనపై

# పూర్తిస్థాయి విచారణ ఎప్పుడు?

**విశాఖపట్నం-నవభూమి:** అప్పన్న చందనోత్సవం రోజున గోడ కూలి ఏడుగురు మరణించిన ఘటనపై ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీ పూర్తిస్థాయి నివేదిక సమర్పించేందుకు ఇంకా విచారణ ప్రారంభించలేదు. సింహగిరిపై గత నెల 30వ తేదీన ప్రమాదం జరగ్గా అదేరోజు ప్రభుత్వం ముగ్గురు ఉన్నతాధికారులతో కమిటీని వేసింది. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేశ్‌కుమార్, నీటి పారుదల శాఖ సీఈ వెంకటేశ్వరరావు, ఈగల్ ఐజీ రవికృష్ణలను నియమించగా వారు ఆ మరుసటిరోజే విశాఖపట్నం వచ్చి విచారణ చేపట్టారు. మూడు రోజులు ఇక్కడే ఉండి, అందరినీ విచారించి ఈ నెల ఐదో తేదీన ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక సమర్పించారు. వెంటనే ప్రభుత్వం ఆ ఘటనకు బాధ్యులుగా పేర్కొంటూ ఏడుగురు అధికారులను సస్పెండ్ చేసింది. వారిలో దేవస్థానం ఇన్‌చార్జి ఈఓ కె.సుబ్బారావు, ఈఈ డీజీ శ్రీనివాసరాజు, డిప్యూటీ ఈఈ కేఎస్ఎన్ మూర్తి, జేఈ కె.బాబ్జీలతో పాటు ఏపీటీడీసీకి చెందిన కె.రమణ (ఈఈ), ఏబీవీఎల్ఆర్ స్వామి (డిప్యూటీ ఈఈ), పి.మదన్‌మోహన్ (ఏఈ) ఉన్నారు. కాంట్రాక్టర్ కె.లక్ష్మీనారాయణ (లక్ష్మణరావు)తో పాటు ఈఈ శ్రీనివాసరాజు, రమణలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించింది. ఈ మేరకు ఆ ముగ్గురు అధికారులపై గోపాలపట్నం పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసులు నమోదుచేశారు. వారిని పిలిచి విచారించి, అవసరమైతే అరెస్టు చేయాల్సి ఉంది. సుమారు ఇరవై రోజులు కావస్తోంది. దీనిపై పోలీసుల నుంచి పెద్దగా స్పందన లేదు. కేసులు నమోదైన అధికారులు ముందస్తు బెయిల్ కోసం తీవ్రస్థాయిలో ప్రయత్నాలు చేసుకుంటున్నారు.పూర్తి విచారణ ఎప్పుడు?నెల రోజుల్లో పూర్తి నివేదిక ఇవ్వాలని త్రిసభ్య కమిటీని ప్రభుత్వం ఆనాడే కోరింది. అందుకు మరో ఐదు రోజులు మాత్రమే గడువు ఉంది. ఈ నెల ఒకటో తేదీ నుంచి మూడో తేదీ వరకు ఇక్కడే ఉన్న కమిటీ సభ్యులు ఆ తరువాత విజయవాడ వెళ్లిపోయారు. పూర్తిస్థాయి విచారణకు ఇక్కడికి రాలేదు. ఎవరినీ సంప్రతించలేదు. దేవస్థానంలో కేంద్ర ప్రభుత్వ పథకం 'ప్రసాద్' పనులు సవ్యంగా జరగడం లేదని, వాటికి సంబంధించి ముందుగా అనుకున్న మాస్టర్ ప్లాన్‌ను మార్చారని, దానికి ఉన్నతాధికారుల ఆమోదం లేదని కూడా అప్పుడే గుర్తించారు. ఇప్పటికీ ఆ పనుల్లో పురోగతి లేదు. ఆ పనులను పర్యవేక్షిస్తున్న ఆరుగురు ఇంజనీరింగ్ అధికారులను సస్పెండ్ చేయడంతో వాటిని ముందుకు నడిపించేవారు లేరు. వేరొకరికి అదనపు బాధ్యతలు అప్పగించినా, మార్పు చేసిన ప్లాన్‌కు ఆమోదం లేనందున ముందుకు వెళ్లలేకపోతున్నారు. అదొక్కటే కాకుండా చందనోత్సవం నిర్వహణలో అనేక లోపాలు బయటపడ్డాయి. టికెట్ల విక్రయాలు, దేవస్థానం అధికారుల నిర్లక్ష్యం వంటి అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయి. ప్రతి ఏటా ఈ ఉత్సవం వైఫల్యాలపై ప్రభుత్వానికి నివేదికలు సమర్పించడం తప్పితే అటు నుంచి ఎటువంటి చర్యలు లేకపోవడంతో ఇక్కడి అధికారులు, సిబ్బందిలో భయం లేకుండా పోయింది. ఇప్పుడు కూడా గోడ కూలి ఏడుగురు మరణించడం వల్ల చర్యలు చేపట్టారే తప్ప ఉత్సవ నిర్వహణలో లోపాలకు సంబంధించి ఎటువంటి విచారణ జరగలేదు. చర్యలూ లేవు. ప్రభుత్వం తాత్కాలిక నివేదిక చర్యలతో ఆగిపోకుండా పూర్తి ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. చందనోత్సవం అంటే అధికారులు అత్యంత జాగ్రత్తగా పనిచేసేలా చర్యలు చేపట్టాల్సి ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



## మునగ సాగును ప్రోత్సహించాలి



**అనంతపురం -నవభూమి:** జిల్లాలో మునగ పంట సాగును ప్రోత్స హించా లని కలెక్టర్ వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. ఆయన శనివారం కలెక్టరట్‌లో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో స మావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ ము నగలో అద్భుతమైన పోషకాలు ఉన్నాయన్నారు. మరోవైపు రైతులకు లాభదాయకమైన పంట అన్నారు. ఇలాంటి పంటలపై రైతులకు అవ గాహన కల్పించి అధికంగా సాగుచేసేలా చూడాల్సిన అవసరం ఉంద న్నారు. రాయదుర్గం నియోజకవర్గాలలో ప్రతి మండలంలో వంద ఎకరాల్లో మునగ సాగు లక్ష్యంగా పెట్టుకుంటే అక్కడ ప్రాసెసింగ్ యూనిట్స్ ఏర్పాటుచేస్తామన్నారు. ఎకరాకు ఆరు వేల నుంచి ఎనిమిది వేల మునగమొక్కలు నాటవచ్చన్నారు. మునగను ఆహారంగానే కా కుండా ఔషధ తయారీలో పౌడర్‌గా, నూనెగా తయారు చేసి ఉపయో గించవచ్చన్నారు. రైతులు పెద్దఎత్తున ఈ పంట సాగుకు ముందుకు వచ్చేవిధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో వ్యవసాయశాఖ జేడీ ఉమా మహేశ్వరమ్మ, డీఆర్‌డీఏ పీడీ శైలజ, పశసంవవర్ధకశాఖ జేడీ వెంకటస్వామి, హార్టికల్చర్ డీడీ రఘునాథరెడ్డి, ఏడీ ఫిరోజ్‌ఖాన, డీపీఎం లక్ష్మానాయక్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ విత్తనకాయలు ఇవ్వాలి



**ఓబుళదేవరచెరువు, -నవభూమి:** కరువుతో అల్లాడుతున్న రైతులకు ఈ యేడు ఖరీఫలో 90శాతం సబ్సిడీతో విత్తన వేరుశనగ సరఫరా చేయాలని సీపీఎం డిమాండ్ చేసింది. శనివారం సీఐటీయూ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, సీపీఎం నేత సున్నపల్లి రమణ స్థానికంగా మీడియాతో మాట్లాడారు. ముందస్తుగా వర్షాలు పడటంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారని, అయితే ఇంతవరకు విత్తన వేరుశనగ పంపిణీ ఏర్పాట్ల ప్రక్రియ ప్రారంభం కాలేదని అన్నారు. రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలు అందించలేదన్నారు. పెట్టుబడి సాయం కూడా ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. బ్యాంక్‌లో రుణాల రెన్యువల్ చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ నేతలు కుళ్లాయప్ప, గంగులప్ప, రైతులు రామక్రిష్ణ, శంకర్, రామాంజి, కొండప్ప, అనంత, సత్యప్ప పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన రైతుల వివరాలివ్వండి



**ముదిగుబ్బ, -నవభూమి:** జాతీయ రహదారి (342) విస్తరణలో భూములు కోల్పోయిన రైతుల వివరాలు త్వరగతిన పంపాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నారాయణస్వామి, వీఆర్వోలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బాధిత రైతులతో నివేదికను సమగ్రంగా తయారు చేయాలని, వివరాలు అందిన వెంటనే రైతుల ఖాతాల్లోకి నగదు జమ చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు

## సహకార బదిలీలపై కసరత్తు

**ఏలూరు, -నవభూమి:** గతేడాది సంవత్సరం మధ్యలో బదిలీల వల్ల తమకు ఇబ్బందులు తలెత్తుతాయని రాష్ట్ర కో-ఆపరేటివ్ సొసైటీ ఎంప్లాయిస్ యూనియన్ అభ్యంతరం తెలిపింది. దానికి తోడు మరోవైపు అప్పుడే జిల్లాలో సొసైటీల కంప్యూటరీకరణ చేయడంతో ప్రభుత్వం బదిలీల నుంచి సహకారశాఖకు మినహాయింపు ఇచ్చింది. అప్పట్లో ఒకేచోట రెండేళ్లు సర్వీస్ పూర్తయిన వారు ఉన్నారు. డీసీసీబీ 34 బ్రాంచిల పరిధిలో ఉమ్మడి జిల్లాలోని పీఏసీఎస్‌ల్లో 250 సెక్రటరీలు, 1,200 మంది సిబ్బందికి ఈసారి బదిలీ ఖాయంగా కనిపిస్తోంది. గతేడాదికి రెండేళ్లు పూర్తయి మూడో ఏడాదిలోకి వీరంతా ప్రవేశించడంతో మూడు ఆప్షన్ల ప్రాతిపదికన వారు కోరుకున్న చోటకు బదిలీలు చేసేందుకు డీసీసీబీ అధికారులు కసరత్తు ప్రారంభించారు.సెక్రటరీలకు స్థానచలనం వ్యాపార లావాదేవీల ఆధారంగా నాలుగు కేటగిరీల కింద పీఏసీఎస్‌ల సెక్రటరీలను విభజించారు. వీరం దరికి హెచ్‌ఆర్ పాలసీ అమలు చేస్తున్నందున సుదీర్ఘంగా ఒకేచోట ఏళ్ల తరబడి సెక్రటరీలుగా పనిచేస్తున్న వారికి ఈసారి బదిలీ తప్పనిసరిగా మారింది. ఆరు జిల్లాలకు సంబంధించి గుంటూరులోని రిజిస్ట్రార్ ఆఫ్ కో%-%ఆపరేటివ్ కార్యాలయం పరిధిలో బదిలీల కసరత్తు జరుగుతోంది. డీఎల్‌పీసీ కమిటీ దరఖాస్తులను స్వీకరిస్తోంది. ఇందులో జిల్లాలో ఎంత మంది స్థానచలనం ఉంటుందో ఈనెలాఖరుకి ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. జిల్లా సహకారశాఖ అధికారి పరిధిలో అసిస్టెంట్, డివిజనల్, ఇతర విభాగాల్లోని రిజిస్ట్రార్లకు స్థాన చలనం కలిగే అవకాశం ఉంది. వీరంతా కలిసి 45 మంది ఉంటారని అంచనా.

